నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి: 11 సంచిక: 433 ఆదివారం, 4 ఆగస్టు 2024 పేజీలు - 6 వెల : 3/-




# అమెరికా బయలుదేరిన సీఎం రేవంత్



వాస్తవ తెలంగాణ న్యూస్ :తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు బయలుదేరి వెళ్లారు. 10 రోజుల పర్యటనలో భాగంగా అమెరికాతో పాటు, దక్షిణ కొరియాలో పర్యటించనున్నారు. ఇందులో భాగంగానే శనివారం ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి ముఖ్యమంత్రితో పాటు, మంత్రి శ్రీధర్ భాబు.. అధికారలు బృందం అమెరికాకు బయలు దేరి వెళ్లారు.రాష్ట్రానికి భారీ పెట్టుబడే లక్ష్యంగా సీఎం విదేశీ పర్యటన ఉంటుందని ఇది వరకే అధికారులు ప్రకటించిన విషయం తెలిసిందే. మొదట హైదరాబాద్ నుంచి న్యూయార్క్ చేరుకుంటారు. అక్కడ ఆరోజు రోజుల అనంతరం అక్కడి నుంచి నేరుగా దక్షిణ కొరియా వెళ్తారు. అనంతరం అక్కడ పర్యటన ముగించుకొని తిరిగి సీఎం బృందం ఈ నెల 14వ తేదీన ఉదయం హైదరాబాద్‌కు తిరిగి చేరుకుంటారు. ఈ పది రోజుల పర్యాటనలో భాగంగా సీఎం బృందం పారిశ్రామిక దిగ్గజాలతో 52 సమావేశాల్లో పాల్గొననున్నారు. ఇందులో భాగంగా రూ. 50 వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా చర్చలు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ఐటీ, ఫార్మా, ఇతర పరిశ్రమల రంగంలో పెట్టుబడులు పెట్టాలని అంతర్జాతీయ కంపెనీలతో చర్చలు జరపనున్నారు. వీరిలో ప్రముఖంగా అమెజాన్ వైస్ ప్రెసిడెంట్, కాగ్నిజెంట్ సీఈవో, ప్రాక్టర్ అండ్ గ్యాంబుల్ సీవోవో, పెప్సీ కో సీనియర్ మేనేజ్‌మెంట్, అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన వారు ఉన్నారు.ఇక ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితోనూ సీఎం భేటీ కానున్నారు. ఈ నెల6వ తేదీ వాషింగ్టన్‌లోని ప్రపంచ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ఈ మీటింగ్ ఉండనుంది. మూసీ ప్రాజెక్టుతోపాటు రాష్ట్రంలో చేపడుతున్న ఇతర ప్రాజెక్టుల గురించి ఆయనకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎం బృందం వివరించనుంది. ఈ ప్రాజెక్టుల్లో ప్రపంచ బ్యాంకు భాగస్వామ్యం కావాలని, ఆర్థిక సాయం చేయాలని కోరే అకవాశాలు ఉన్నాయి. ఇక స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ కూడా సీఎం సందర్శించనున్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న స్కిల్ యూనివర్సిటీకి సంబంధించి స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ భాగస్వామ్యంపైనా అక్కడి డీన్‌తో మాట్లాడనున్నారు. అనంతరం శాన్‌ఫ్రాన్సిస్కోలోని గోల్డెన్ గేట్ బ్రిడ్జిని సందర్శించనున్నారు. మూసీ ప్రాజెక్టుకు సంబంధించి చేపట్టబోయే అంశాలను అక్కడ పరిశీలించనున్నారు. ఇక దక్షిణ కొరియా పర్యటనలో టెక్స్‌టైల్ దిగ్గజ కంపెనీలతో సీఎం సమావేశం కానున్నారు.

# ప్రపంచ ఆహార భద్రతకు భారత్ కృషి చేస్తోంది: ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: భారత్‌లో ఆహార నిల్వలు సమృద్ధిగా ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఇక ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆహార, పోష్టికార భద్రతకు పరిష్కారాలు చూపేందుకు భారత్ పనిచేస-్తున్నట్లు ఆయన వెల్లడించారు. 65 ఏళ్ల తర్వాత ఇండియాలో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎకానమిస్ట్స్ సదస్సులో ఆయన మాట్లాడారు. సమగ్ర వ్యవసాయ విధానంపై 2024-25 కేంద్ర బడ్జెట్‌లో ఫోకస్ పెట్టినట్లు ప్రధాని మోదీ తెలిపారు. గతంలో ఇండియాలో ఈ సమావేశాన్ని నిర్వహించినప్పుడు, అప్పుడే భారత్ స్వతంత్ర్యాన్ని సాధించిందని, ఆ సమయంలో దేశం వ్యవసాయ, ఆహార భద్రత [illegible] ఎదుర్కొన్నదన్నారు. ఇప్పుడు భారత్ ఆహార మిగులు దేశంగా మారిందన్నారు. పాలు, పప్పు దినుసులు, మసాలాలు ఉత్పత్తి చేయడంలో భారత్ నెంబర్‌వన్‌గా ఉందన్నారు. ఆహారధాన్యాలు, పండ్లు, కూరగాయలు, దూది, చక్కెర, టీ పొడి ఉత్పత్తిలో ఇండియా రెండవ స్థానంలో ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఓ దశలో భారత ఆహార భద్రత విషయంలో ప్రపంచం ఆందోళన చెందినదని, కానీ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆహారభద్రత, పౌష్టికార భద్రతకు సంబంధించిన సమస్యలకు పరిష్కారాలు ఇస్తోందని మోదీ చెప్పారు.రైతు ఆర్థికవేత్తలకు సదస్సుకు 70 దేశాలకు చెందిన వెయ్యి మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఆగస్టు రెండ నుంచి ఏడవ తేదీ వరకు ఈ సదస్సు జరగనున్నది. గడిచిన పదేళ్లలో విభిన్న వాతావరణాన్ని తట్టుకునే 1900 రకాల పంట వెరైటీలను భారత్ అభివృద్ధి చేసినట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. కెమికల్ ఫ్రీ నేచు-రల్ ఫార్మింగ్‌ను ఇండియా ప్రమోట్ చేస్తున్నట్లు తెలిపారు.

# సీఎం చంద్రబాబు స్పెషల్ ఫోకస్..

## ఏపీలో మెట్రో పరుగులకు మళ్లీ గ్రీన్ సిగ్నల్.. త్వరలోనే ప్రాజెక్టు పట్టాలెక్కేలా..





పాలనలో తనదైన మార్క్ చూపిస్తూ దూసుకుపోతున్నారు ఏపీ సీఎం చంద్రబాబు. అధికారంలోకి వచ్చిరావడంతోనే అభివృద్ధిపై ఫుల్ ఫోకస్ పెట్టారు. రాష్ట్రాభివృద్ధికి కొత్త ఆలోచనలు చేస్తూనే%ొ% ఆగిపోయినా పాత ప్రాజెక్టులను బయటకు తీసే ప్రయత్నం చేస్తున్నారు. 2014-19 హయాంలో తమ పాలనలో ప్రారంభించి%ొ% ఆ తర్వాత నిలిచిపోయిన పనులు, ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టిపెట్టారు. ఈ క్రమంలోనే ఏపీలో ఆగిపోయిన మెట్రో ప్రాజెక్టును మళ్లీ వెలుగులోకి తెచ్చారు. అంతేకాదు మెట్రో కార్పొరేషన్ ఎండీగా అప్పటి రామకృష్ణారెడ్డినే మళ్లీ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశా-రు.2014లో టీడీపీ ప్రభుత్వం వైజాగ్, విజయవాడలో మెట్రో రైలు తీసుకురావాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే అమరావతి మెట్రో రైలు కార్పొరేషన్ ఏర్పాటు చేసి దాని ఎండీగా రామకృష్ణారెడ్డిని నియమించింది. అయితే రామకృష్ణారెడ్డి నేతృత్వంలోనే 2014లో విశాఖపట్నం, విజయవాడలో మెట్రో రైలుకు డీపీఆర్ సిద్ధం చేశారు. విశాఖలో మూడు లైన్లు 34.38 కిలోమీటర్లు, విజయవాడలో 2 లైన్లు 26 కిలోమీటర్ల మేర ప్రాజెక్టును నిర్మించాలని సంకల్పించారు. ఎంత వ్యయం అవుతుందో అంచనాతో కూడిన డీపీఆర్‌ను కేంద్రానికి పంపారు. అయితే కేంద్ర ప్రభుత్వం కొన్ని ఆర్థిక సమస్యల కారణంగా మెట్రో ప్రాజెక్టును నిరాకరించింది. మెట్రో ప్రాజెక్టులకు సంబంధించి ప్రభుత్వానికి సలహాదారుగా అప్పట్లో పనిచేసిన శ్రీధరన్ ఏపీకి మెట్రోను తీవ్రంగా వ్యతిరేకించారు. రాజధాని నగరం అమరావతి అవసరాలను మెట్రో తీర్చలేదని అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ ఏపీ ప్రభుత్వం వెనక్కి తగ్గలేదు కొరియా, మలేషియా కంపెనీల ఆర్థిక సహాయంతో ప్రాజెక్టును పట్టాలెక్కించాలని నిర్ణయించింది. ఈ ప్రాజెక్టును ప్రభుత్వ- ప్రైవేట్ భాగస్వామ్యంతో చేపట్టాలని డిసైడ్ అయ్యింది. టెండర్లు కూడా పిలిచారు. అయితే 2019 ఎన్నికల్లో టీడీపీ ఓడిపోవడంతో సీన్ మొత్తం రివర్స్ అయ్యింది. ఇక 2019 ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచి ఏపీలో అధికారంలోకి వచ్చింది వైసీపీ. మెట్రోకి జగన్ ప్రభుత్వం ఓకే చెప్పినా పాత టెండర్లన్నీ రద్దయ్యాయి. అమరావతి మెట్రో రైలు కార్పొరేషన్ పేరును ఆంధ్రప్రదేశ్ మెట్రో రైలు కార్పొరేషన్‌గా మార్చారు. అలాగే రామకృష్ణారెడ్డిని కూడా మారిటైమ్ బోర్డుకు సీఈవోగా నియమించారు. అయితే ఏపీ మారిటైమ్ బోర్డు సీఈవో పదవికి రామకృష్ణారెడ్డి ఆ తర్వాత రాజీనామా చేశారు. ఇక మొన్నటి ఎన్నికల్లో గెలిచి తిరిగి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు.. ఆగిపోయిన మెట్రో ప్రాజెక్టును మళ్లీ పట్టాలెక్కించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే గతంలో ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీగా పనిచేసిన రామకృష్ణారెడ్డినే ఆంధ్రప్రదేశ్ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీగా మళ్లీ నియమించారు. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది ఏపీ ప్రభుత్వం.ఇక విజయవాడలో 26 కిలోమీటర్ల మేర%ొ% రెండు మెట్రో కారిడార్లను నిర్మించాలని నిర్ణయించింది ప్రభుత్వం. పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుండి నిడమానూరు వరకు, అదే నెహ్రూ బస్ స్టేషన్ నుండి పెనమలూరు వరకు నిర్మించనున్న ఈ కారిడార్లలో 25 స్టేషన్లు ఉంటాయని తెలిపింది. ఇక విశాఖ విషయానికొస్తే 34.38 కిలోమీటర్ల మేర మూడు లైన్ల నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మూడు కారిడార్లలో మొత్తం 35 స్టేషన్లు ఉంటాయని స్పష్టం చేసింది ఏపీ ప్రభుత్వం.

# రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్..



చిన్నారులతో రైళ్లలో ప్రయాణం చేసే సమయంలో ఎదురయ్యే ప్రధాన సమస్య బెర్త్. పెద్దలకు మాత్రమే బెర్త్ అవకాశం ఉంటుంది. అయితే చిన్నారులకు ఇప్పటి వరకు ఇండియన్ రైల్వేస్‌లో అలాంటి ప్రత్యేకమైన ఏర్పాట్లు లేవు. దీంతో చిన్నారులతో ప్రయాణం చేసే వారికి ఇబ్బందులు ఎదురవడం సర్వసాధారణం.అయితే ఈ సమస్యకు చెక్ పెట్టేందుకే ఇండియన్ రేల్వేస్ బేబీ బెర్తులను తీసుకొచ్చింది. నిజానికి ఈ ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉన్నా తాజాగా ప్రయోగాత్మకంగా అమలు చేశారు. ఈ విషయాన్ని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాజ్యసభలో తెలిపారు. రైల్వే కోచ్‌లలో బేబీ బెర్త్‌లను అమర్చే ఆలోచన ఉందా అని ఓ ఎంపీ.. శుక్రవారం రాజ్యసభలో అడగ్గా దానికి బదులిస్తూ మంత్రి ఈ విషయాన్ని తెలిపారు.ఇప్పటికే ఆ దిశగా అడుగులు వేశామని తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద లక్నో మెయిల్‌లో రెండు బీబీ బెర్త్‌లను తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. మెయిల్‌లోని ఒక బోగీలో రెండు లోయర్ బెర్త్‌లలకు, బేబీ బెర్త్‌లను అమర్చామని తెలిపారు. దీనికి ప్రయాణికులు సైతం హర్షం వ్యక్తం చేశారని మంత్రి ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. అయితే ఈ బెర్త్ ఏర్పాటు వల్ల సీట్ల వద్ద సామాన్లు ఏర్పాటు చేసుకునే స్థలం తగ్గిపోయిందని, అలాగే సీట్ల మధ్య దూరం తగ్గిందని చతెలిపారు.ప్రయాణికుల కోచ్‌లలో మార్పులు చేయడం నిరంతర ప్రక్రియ అని మంత్రి వివరించారు. ఇదిలా ఉంటే ఈ బేబీ బెర్త్‌లు అందుబాటులోకి వస్తే ఇకపై చిన్నారులతో ప్రయాణించే తల్లులకు కష్టాలు తీరుతాయి. ఒకే బెర్త్‌లో తల్లిబిడ్డ ఇబ్బందిపడే బాధ తప్పుతుంది.

# ధరణి పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించండి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లాలోని ధరణి దరఖాస్తులను పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ శనివారం ఆమె మాట్లాడారు. ధరణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో తాసిల్దార్లు పరిశీలించి కలెక్టర్ కార్యాలయానికి పంపాలని సూచించారు. ధరణి దరఖాస్తులు ఇచ్చి 9 నెలలైనా ఎనిమిది నెలలైనా కావడం లేదని కొందరు అభియోగాలు చేస్తున్నారని అందువలన దానిని పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆమె



కోరారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, డిఆర్ఓ పద్మజ రాణి, అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్లు సద్వినియోగం చేసుకోవాలి

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు :తల్లిపాలు పిల్లలకు అమృతంతో సమానం. అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు, అన్నప్రాసన, సీమంతాలు మెదక్ జిల్లా మహిళా, శిశు సంక్షేమాధికారిణి బ్రహ్మాజీ తల్లిపాలు బిడ్డకు అమృతంలాంటివని పుట్టినబిడ్డకు వెంటనే ముర్రుపాలు తాగించాలని... అంగన్వాడీ కేంద్రాల్లో ప్రస్తుతం ప్రీస్కూల్ విద్యాబోధన జరుగుతోందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా మహిళా, శిశు సంక్షేమాధికారిణి (పీడీ) బ్రహ్మాజీ అన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని పిట్లంబేస్లో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పీడీ బ్రహ్మాజీ మాట్లాడుతూ... బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టాలని పిల్లలకు రోగ నిరోధకశక్తినిస్తాయని తెలిపారు. అలాగే ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ప్రీస్కూల్ బోధన చేయడం జరగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, కౌమారదశలోని బాలికలకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తున్నామని పీడీ బ్రహ్మాజీ వివరించారు. ఈ సందర్భంగా



చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సీడీపీవో నీలిమ కిరణ్, సూపర్వైజర్ జయంతి, పోషణ అభియాన్ జిల్లా ప్రాజెక్ట్ అసిస్టెంట్ మహేష్ రామవత్,,కౌన్సిలర్ గాయత్రి, అంగన్వాడీ టీచర్లు రేణుక, స్మరణ, మహిళా శక్తి కేంద్రం బాధ్యులు సంతోషిణి, సఖి సెంటర్ బాధ్యులు రేణుక, ఆశా వర్కర్ మంజుల, బాలింతలు, గర్భవతులు, అంగన్వాడీ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 2025 నాటికి ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలి: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: సెంట్రల్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ( ఆన్లైన్) ద్వారా ముందస్తుగా దరఖాస్తుల



పరిశీలన 4 దశలలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ పూర్తి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ కొరకు ప్రత్యేక బృందాల ఏర్పాటు రాబోయే 3 నెలలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి ఎల్.ఆర్.ఎస్ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్రంలో నాన్ లేఅవుట్ భూముల క్రమబద్ధికరణ కోసం దరఖాస్తు చేసుకున్న లేఔట్ ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ మార్చి 2025 నాటికి పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి భూపాల్ పల్లి జిల్లా ఐ.డి.ఓ.సి నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిషోర్ ముందస్తుగా ఎల్.ఆర్.ఎస్ పథకం కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేసేందుకు నిర్దేశించుకున్న ప్రణాళిక మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల సంబంధించి అనుసరించాల్సిన విధానం పై ప్రభుత్వం సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించి, న్యాయపరమైన దరఖాస్తుల రెగ్యులరేషన్ ప్రక్రియ మొదలుపెట్టాలని నిర్ణయించామని అన్నారు.ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సపోర్ట్ సిస్టం అధికారులకు పూర్తి స్థాయిలో అందిస్తామని అన్నారు. 2020 నాటి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రభుత్వానికి నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగ వద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడలద్దని అధికారులకు సూచించారు. ఎల్.ఆర్.ఎస్ సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని , వీటి స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం స్క్రూటినీ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని , దీనికి సంబంధించి అవసరమైన సహాయ సహకారాలు రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ 2020 క్రింద 25 లక్షల 70 వేల 708 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో ఇప్పటి వరకు 4 లక్షల 28 వేల 832 దరఖాస్తుల స్క్రూటినీ చేసి 60 వేల 213 దరఖాస్తుల ఆమోదించి సదరు భూముల క్రమబద్ధికరణ చేశామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న దాదాపు 20 లక్షలకు పైగా ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ ప్రారంభించాలని, 4 దశలలో ఎల్.ఆర్.ఎస్ స్క్రూటిని ఉంటుందని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ కోసం జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని ప్రతి గ్రామానికి, మున్సిపాలిటీకి రెవెన్యూ ఇన్స్పెక్టర్, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు వివరాలు సమర్పించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను ముందుగా సి.జి.జి (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) ద్వారా ఆన్ లైన్ లో ఫీల్టర్ చేసి, ధరణి ప్రొహిబిటెడ్ జాబితాలోని ఆస్తుల సర్వే నెంబర్ లతో చెక్ చేసి 2 లక్షల 5 వేల 562 దరఖాస్తులను గుర్తించి సదరు దరఖాస్తుదారులకు సమాచారం అందించడం జరిగిందని మంత్రి తెలిపారు. మిగిలిన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సంబంధిత అధికారులకు స్క్రూటీనీ కోసం పంపామని పేర్కొన్నారు. ఎల్.ఆర్.ఎస్ మొదటి దశలో సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన బృందానికి దరఖాస్తులు చేరుతాయని అన్నారు. ఈ బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్ ,నాలా, చెరువులు ,హెరిటేజ్ బిల్డింగ్ ,డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ కోసం ఆగస్టు మొదటి వారం నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి రాబోయే 3 నెలల వ్యవధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని , ఈ బృందాలు ఫీల్డ్ వెరిఫికేషన్ సకాలంలో చేసే విధంగా జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ రెండవ దశలో సదరు దరఖాస్తులు స్థానిక సంస్థల నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా, రోడ్డు వెడల్పు ఓపెన్ స్పేస్ మొదలగు నిబంధనలు లేఔట్ లో పాటించారా అనే అంశాన్ని పరిశీలించి టౌన్ ప్లానింగ్ అధికారి ఆమోదిస్తారని, వెంటనే ఎల్.ఆర్.ఎస్ సంబంధించిన ఫీజు జనరేట్ అవుతుందని దీనిని దరఖాస్తుదారులకు తెలియజేయాలని, ఎల్.ఆర్.ఎస్ ఫీజు చెల్లించిన తర్వాత మూడో దశకు దరఖాస్తులు వెళ్తాయని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ రెండవ దశ పూర్తి చేసిన దరఖాస్తులలో నుంచి 1% దరఖాస్తులను యాదృచ్ఛికంగా డిప్యూటీ తహసిల్దార్ కి పంపి క్రాస్ చెక్ చేయాలని, ఈ ప్రక్రియ పక్కాగా జరిగే విధంగా జిల్లా కలెక్టర్ పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మూడవ దశలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ , హైదరాబాద్ జిహెచ్ఎంసి హెచ్ఎండిఏ పరిధిలోని సిటీ ప్లానర్స్ డైరెక్టర్స్ పరిశీలించి ధ్రువీకరిస్తారని, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని గ్రామపంచాయతీలలోని దరఖాస్తులను సైతం అదనపు కలెక్టర్ ధ్రువీకరిస్తారని, అదనపు కలెక్టర్ ధ్రువీకరణతో ఎల్.ఆర్.ఎస్ ప్రొసీడింగ్ జారీ అవుతాయని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ లెవెల్ వెరిఫికేషన్ సజావుగా నిర్వహించేందుకు బృందాలకు అవసరమైన శిక్షణ అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టరేట్, మున్సిపాలిటీ, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయాల్లో ఎల్.ఆర్.ఎస్ సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు.ఎల్.ఆర్.ఎస్ సంబంధించి జిల్లా మండల మున్సిపల్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించే దరఖాస్తుదారులకు ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను వివరించాలని, ఎల్.ఆర్.ఎస్ కింద ఉన్న దరఖాస్తులను మార్చి 2025 నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఆదే శగా అధికారులు పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు , డి.పి. ఓ. యాదయ్య, మున్సిపల్ కమిషనర్లు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో చిన్నారులకు అన్నప్రాసనం'

సూర్య ప్రభంజనం కోదాడ :కోదాడ మండల పరిధిలోని తొగరాయి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజు 6నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ సరిత మాట్లాడుతూ. బాలింతలకు తల్లిపాల విశిష్టతను తెలియజేశారు. చిన్నారులకు వేసే టీకాల విషయంలో తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అలివేలు మంగ ,పద్మ, మనమ్మ ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ముక్తా తండాలో తీజ్ పండుగ ఉత్సవాలు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా కంది మండలం వెంకట్రావు ముక్తా తండాలో తీజ్ పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం నేపథ్యంలో గిరిజనులు తీజ్ పండుగ యువతులు సాంప్రదాయ పద్ధతిలో ఈ యొక్క పండుగను గిరిజనులు ఆచారాల మేరకు యువతులు ఈ యొక్క పండుగను చేపడతారని ఆ యొక్క తండా పెద్దలు తెలిపారు. యువతులు సాంప్రదాయ పద్ధతిలో గోధుమ మొక్కలను, నవధాన్యాలను వెదురు బుట్టలో వేస్తారు తొమ్మిది రోజుల తర్వాత మొలకల బుట్టతో ఊరేగింపుగా భవాని మాత ఆలయానికి వెళ్లి పూజలు చేస్తారు. ఇలాంటి సాంప్రదాయం వాళ్ళ తాత ముత్తాతల నుంచి వచ్చినదని వారు తెలిపారు ఇలా చేస్తే పంటలు బాగా పండి వర్షాలు బాగా పడతాయని గిరిజనుల నమ్మకంగా భావిస్తారు. అనంతరం సమీపంలోని కిసాన్ సాగర్ చెరువులో వదులుతారు గిరిజనులు ఆటపాటలతో సందడి చేస్తూ చెరువు వద్దకు చేరుకొని ఆ యొక్క వెదురు బుట్టలో ఉన్నటువంటి నవధాన్యాల మొలకలను ఆ యొక్క చెరువులో వేస్తారు. చెరువులో వేస్తే వారి యొక్క పంటలు బాగా



పడతాయని వాళ్లకు నమ్మకం.

# భావిత జూనియర్ కళాశాలలోక్రమశిక్షణతో కూడిన చదువుతోటే ఉత్తమ ఫలితాలు సాధ్యం స్థానిక



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఇంటర్నల్ పరీక్షల ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బ్యాడ్జెస్ బహూకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ బాలరాజు డైరెక్టర్లు మధుకర్ రెడ్డి రాజు కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులందరూ సమయాన్ని సద్వినియోగం చేసుకొని సంస్కారవంతమైన జీవితంతో చదువులు కొనసాగిస్తే వారు అనుకున్న లక్ష్యాలను గమ్యాలను చేరుకుంటారని అభిలాషించారు ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రూప్ అండ్ మీడియం వారిగా తరగతుల వారిగా.అలాగే కళాశాల టాపర్స్ఆఫర్స్ కి బ్యాడ్జెస్ బహూకరించి అభినందించారు

# సంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ గా చంద్రశేఖర్.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ గా సంగారెడ్డి లోని కార్యాలయంలో చంద్రశేఖర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్ జిల్లా నుంచి ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారని నూతన సహాయ కమిషనర్ ను ఉద్యోగులు సన్మానించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆలయాలు ఆలయాల భూములు ఆలయాలకు ఉన్నటువంటి సౌకర్యాలను కల్పిస్తామని ఆయన తెలిపారు. దేవాదాయ శాఖ భూములను ఎవరు ఎవరు అనుభవించకుండా ఆలయాల భూములను ఆలయానికి ఉండాలని చంద్రశేఖర్ మాట్లాడారు. ఆలయాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు.



# పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలన

**-ఎన్.శంకర్, మండల విద్యాధికారి,**

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ఆగస్టు 04:సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని ప్రాథమిక పాఠశాల తిమ్మన్న గూడెం, ప్రాథమికోన్నత పాఠశాల మాచిరెడ్డిపల్లి,ప్రాథమికోన్నత పాఠశాల పొట్టిపల్లి పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. పాఠశాలలోని విద్యార్థులచే తెలుగు, ఆంగ్లము చదివించడం మరియు వ్రాయిచడం జరిగింది,గణితంలో కొన్ని సమస్యలను ఇచ్చి చేయించడం జరిగిందని,విద్యార్థులను అన్ని విషయాలలో పురోగతి సాధించేటట్లు పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి ఎన్ శంకర్ తెలిపారు. పొట్టిపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అనిల్



కుమార్, వినోద,సిఆర్పిలు రాజేశ్వర్, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# తెల్లాపూర్ లో అభివృద్ధి పనులు సమీక్షించిన ఎంపీ

పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో అభివృద్ధి పనులు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు శనివారం సమీక్షించారు. మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలు కమిషనర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయంలో ఆర్గానిక్ ప్రోడక్ట్ స్టాల్ ను సందర్శించారు. కార్యక్రమ సమావేశంలో అదరపు కలెక్టర్ చంద్రశేఖర్ బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్

చేగుంట,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్: మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రం లో ,బుడగ జంగలా కాలనిలో ,విభూతి రాములమ్మ ఇటీవల మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి ,ఆదేశాల మేరకు చేగుంట కాంగ్రెస్ యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ , 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది .ఈ కార్యక్రమం లో సంద్రకుసతీష్ ,సంద్రకు హరీష్ ,సంద్రుకు రాజు ,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్గా ప్రతాప్‌సింగ్



వాస్తవతెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: మెదక్ జిల్లా హార్టికల్చర్ (ఉద్యానవన) శాఖ అధికారిగా ప్రతాప్‌సింగ్ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జగిత్యాల జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్గా విధులు నిర్వహించిన ప్రతాప్‌సింగ్‌ను మెదక్ జిల్లాకు బదిలీ చేయగా... ఇప్పటి వరకు మెదక్‌లో విధులు నిర్వహించిన హార్టికల్చర్ ఆఫీసర్ నర్సయ్యను కార్పొరేట్ ఆఫీసుకు బదిలీ చేశారు. ఈ మేరకు జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ ప్రతాప్‌సింగ్ మాట్లాడుతూ... మెదక్ జిల్లాకు బదిలీపై రావడం ఎంతో ఆనందంగా ఉందని... తన విధులన సక్రమంగా నిర్వర్తిస్తూ జిల్లాలో ఉద్యానవన సాగును మరింత ప్రోత్సహిస్తానని తెలిపారు. రైతులు ఉద్యానసాగుకు సంబంధించి ఎలాంటి సందేహాలు, సమస్యలు ఉన్నా తనను సంప్రదించవచ్చని ప్రతాప్‌సింగ్ తెలిపారు.

# యర్రవరం సహకార సంఘం లో గోల్మాల్

**66 మంది రైతు రుణాలను ఆన్లైన్ లో నమోదు చేయని వైనం. లబో దిబో మంటున్న రైతులు**

సూర్య ప్రపంచం కోదాడ :మండల పరిధిలోని ఎర్రవరం సహకార సంఘంలో 66 మంది రైతుల రుణాలను ఆన్లైన్లో నమోదు చేయకపోవడంతో పెద్ద దుమారం లేచింది. రైతులు అధికారులను సంవత్సరం రెండు సంవత్సరాలు తీసుకున్న రుణాలను ఎందుకు నమోదు చేయలేదు అని ప్రశ్నిస్తున్నారు.రాష్ట్రంలో దేశంలో ఉన్న అధికారుల అందరికీ ట్రాన్స్ఫర్లు ఉంటాయి కానీ సహకార సంఘ అధికారులు సీఈవోలు ట్రాన్స్ఫర్లు లేకపోవడంతో సహకార సంఘ కార్యాలయంలో ఆడింది ఆట పాడింది పాటగా తయారైంది. వాళ్లకు అనుకోవుగా ఉన్న సిబ్బందిని ఏర్పాటు చేసుకొని ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారు అన్నదానికి ఇదొక ఉదాహరణగా మిగులుతుంది. మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో నీ పిఎసిఎస్ కార్యాలయంలో 1080 మంది సభ్యులు రుణాలు తీసుకోగా వారిలో బీక్యతండా నుండి 304 మంది ఎర్రవరం నుండి 420 మంది రామలక్ష్మీపురం నుండి 360 మంది సహకార సంఘం నుండి రుణాలు తీసుకున్నారు. వారిలో ఇప్పటివరకు 449 మందికి రుణమాఫీ జరిగింది. ఇదిలా ఉంటే బిక్యతండా గ్రామంలోనే 304 మంది లో సుమారు 40 మందికి పైగా సహకార సంఘంలో రుణాలు ఇచ్చి వాటిని ఆన్లైన్లో నమోదు చేయలేదు. దీంతో బిక్యా తండ గ్రామానికి చెందిన గుగులోతు సుజాత 80000 రుణం తీస్తుంది. 13000 వడ్డీ అయినది 93000 రుణం ఉండగా. ఆమె పేరును ఆన్లైన్లో నమోదు చేయలేదు. దీంతో ఆమెకు రుణమాఫీ కాలేదు. ఏం చేయాలో పాలు పక పిఎసిఎస్ కేంద్రానికి వెళ్లి అధికారులను




నిలదీశారు. కొంతమంది డిసిఒ కార్యాలయానికి వెళ్లారు. తీరా అధికారులు ఆరా తీయడంతో సుమారు 66 మంది రుణాలు తీసుకున్న వ్యక్తులను ఆన్లైన్లో నమోదు చేయలేదని అధికారులు తెలుసుకున్నారు. ఈ సంఘటన బయట పడడంతో శుక్రవారం నాడు పిఎసిఎస్ కార్యాలయంలో డైరెక్టర్లతో సమావేశం నిర్వహించి అధికారులను చైర్మన్ ని నిలదీశారని గ్రామస్తులు తెలిపారు. దీంతో డిసిఓ కి 66 మందికి రుణాలు మంజూరు చేయాలి అని రాసి పంపించినట్లు తెలిపారు. డిసిఓ పద్మ వివరణ:ఎర్రవరం పిఎసిఎస్ లో 66 మంది పేర్లు రుణాలు తీసుకున్న విషయాన్ని ఆన్లైన్లో నమోదు చేయలేదు అన్న విషయం మా దృష్టికి వచ్చింది. దీనిపై విచారించి వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటాము. చైర్మన్ ని రిపోర్టు పంపించమని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసి ఉన్నాము.

# వ్యవసాయ రుణాలు మంజూరు

**నంద్యాల బిక్షం రెడ్డి సింగిల్ విండో చైర్మన్**

రామన్నపేట సూర్య ప్రభంజనం :ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రామన్నపేట పరిధిలో రెండు విడతలుగా ఇప్పటివరకు ఒక లక్ష 50 వేల రూపాయల వరకు రుణమాఫీ అయిన రైతులకు మరల కొత్త వ్యవసాయ రుణాలు పొందేందుకు ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ క్రాప్ లోన్లు ఇస్తున్నట్లు సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి శనివారం కార్యాలయంలో ఏర్పాటు చేస్తే విలేకరుల సమావేశంలో మాట్లాడారు మిగిలిన రైతులు కూడా కొత్త క్రాప్ లోన్లు తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. రైతుల పక్షపాతిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను రైతులందరూ వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని కోరినారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో




సంఘాన్ని మరింత అభివృద్ధి పదంలో తీసుకెళ్తామని తెలియజేశారు.

# వ్యవసాయ భూముల్లో గంజాయి మొక్కలు తనిఖీలు




**మండల పోలీస్ అధికారి ఎస్ఐ రాజశేఖర్**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 03 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్

నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో శనివారం జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్ మరియు పోలీస్ సిబ్బంది తో కలిసి బోరంచ ,మాయికోడ్ తండా,రాణపూర్ తండా, పత్తి, సోయా, పలు రకాల పంట చేనులలో ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.అనంతరం ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ...వివిధ గ్రామాలకు చెందిన ప్రజలకూ ముఖ్య గమనిక ఎవరైనా గ్రామంలో గంజాయి సాగు చేసిన రవాణా చేస్తున్న పట్టుబడితే కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరిగింది మరియు కొత్త చట్టం ప్రకారం ఆస్తులను కూడా గవర్నమెంట్ అటాచ్ చేస్తుంది అని పేర్కొన్నారు.అనంతరం ఎవరైనా పట్టుబడితే వారికి ప్రభుత్వం నుండి వచ్చే ఎలాంటి పథకాలకు అర్హతలు కారు అని తెలిపారు.ఎవరన్నా సాగు చేసిన పోలీస్ వారికి తెలియజేయాలి వారి

# కోదాడలో ఈనెల 18న ముత్యాలమ్మ తల్లి (బోనాలు)పండుగ



సూర్య ప్రభంజనం కోదాడ: కోదాడలో ఈనెల 18న ఆదివారం ముత్యాలమ్మ తల్లిహా శ్రావణమాస బోనాలు పండుగ నిర్వహించనున్నట్లు రైతు కమిటీ, ముత్యాలమ్మ కమిటీ పెద్దలు శనివారం అమ్మవారి ఆలయ ఆవరణలో సమావేశమై నిర్ణయించినారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల వేడుకల్లో పట్టణ ప్రజలు,మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించిమొక్కులుచెల్లించుకోవాలన్నారు.అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సమావేశంలో ముత్యాలమ్మ కమిటీ అధ్యక్షులు వట్టివెళ్ళ.రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పారా. సీతయ్య,చింతలపాటి. సైదయ్య, వేముల. రాముడు,కోట. వెంకటేశ్వరరావు,గుండెల. సూర్యనారాయణ, గంధం. పాండు, నాగయ్య, సన్నీరు. మురళి, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అమలు కావటం లేదు

కూసుమంచి వాస్తవ తెలంగాణ: ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ముతాపురం గ్రామంలో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సిపిఎం పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కామెంట్స్.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు దాటింది వాగ్దానాలు అమలు కావటం లేదు.రైతు రుణమాఫీ చేస్తామని పాక్షికంగానే అమలు జరిగింది.రుణమాఫీలో లోపాలు జరుగుతున్నాయని రైతులు మా దృష్టికి తీసుకొస్తున్నారు.ముఖ్యమంత్రి ఈ సమస్యలపై దృష్టి పెట్టి వెంటనే సమస్యలను పరిష్కరించాలి.రేషన్ కార్డు లేని వారికి రుణమాఫీ అమలు కాలేదు. రుణమాఫి కి రేషన్ కార్డుకు లింక్ పెట్టడం అనేది చాలా తప్పు. దానిని ప్రభుత్వం వెంటనే సరిచేయాలి.ఇటీవల మృతి చెందిన ఓ రైతు భార్య తన గోడు తనకు చెప్పుకుంది అన్నారు.ఇటీవల మృతి చెందిన వారిపై ఉన్న లోను మాఫీ కాదని బ్యాంకు అధికారులు చెప్పడం ఇది చాలా ఆశ్చర్యకరంగా ఉంది .చనిపోయిన వారి పేరు మీద ఉన్న రుణాలను



కూడా రద్దు చేసే విధంగా బ్యాంక్ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలి .రుణమాఫీ అయిన రైతులకు తిరిగి లోను ఇవ్వటానికి సంతకాల పేరిట అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇది పద్ధతి కాదని అన్నారు. ఏదో ఒక విధంగా వివిధ కారణాలత

# పూడూరును గ్రామ పంచాయతీగానే కొనసాగించాలి:మాజీ సర్పంచ్ బాబు యాదవ్

మేడ్చల్ వాస్తవ తెలంగాణ :పూడూరు గ్రామాన్ని మేడ్చల్ మున్సిపాలిటీ ఆ తర్వాత జీహెచ్ఎంసిలో కలపొద్దని కోరుతూ శనివారం మాజీ సర్పంచ్ బాబు యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయం,మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 26వ తేదీన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ మేమో 5924/ఏమ్ఏ 2024 ద్వారా జారీ చేసిన ఉత్తర్వులలో జీహెచ్ఎంసి పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించి ఉన్న గ్రామాలను జీహెచ్ఎంసిలో కలుపుతున్నట్లు తెలిపారని అన్నారు.పూడూరు గ్రామం ఔటర్ రింగ్ రోడ్డుకు బయట ఉందని తెలిపారు.ఈ విషయంలో ఎలాంటి గ్రామసభ నిర్వహించి ప్రజాభిప్రాయం తీసుకోలేదని తెలియజేశారు.గ్రామపంచాయతీలో ఇటీవల మహిళా గ్రామ సభ పేరుతో స్వయం సహాయక సంఘాల లోన్స్ గురించి




సమావేశం ఏర్పాటు చేసి విలీనం గురించి తీర్మానం చేశారని గుర్తుచేశారు.సమావేశంలో కొద్దిమంది మహిళలు మాత్రమే పాల్గొన్నారని వివరించారు.మెజార్టీ గ్రామ ప్రజలు ఎవరు ఈ సమావేశంలో పాల్గొనలేదని చెప్పరు.గ్రామపంచాయతీ పాలకవర్గ సమయం ముగిసిన తర్వాత ఇట్టి తీర్మానాన్ని తెలియజేశారు.పూడూరును గ్రామ పంచాయతీగానే కొనసాగించాలని లేని పక్షంలో తమ అభ్యంతరాలను పరిగణనలోకి కోరారు.

# తారాబాయి కి ఘనంగా వీడ్కోలు

బాధ్యతలు స్వీకరించిన చందా శ్రీనివాస్

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 03 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం లోని బాలికల హాస్టల్లో తారాబాయి ఏ ఎస్ సి డి ఓ కి ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తారాబాయి మాట్లాడుతూ.... ఈ ప్రాంతం వెనుకబడినప్పటికీ తోటి ఉద్యోగులు విద్యార్థుల ప్రేమ చాలా గొప్పది అన్నారు. వారితో గత మూడు సంవత్సరాల అనుబంధం జీవితంలో మర్చిపోలేనటువంటిది అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి గొప్ప గొప్ప స్థానాల్లో నిల్వాలని, గురువుల, తల్లిదండ్రుల కృషితోని లక్ష్యం పెట్టుకొని చదివి ఈ ప్రాంతం పేరు, ఈ జిల్లా పేరు నాలు దిక్కుల వ్యాపించే విధంగా, తల్లిదండ్రులు గురువులు సంతోషపడే విధంగా చదవాలన్నారు. ఈ ప్రాంతం కు ఉద్యోగస్తులు రావాలన్న మొదట భయపడతారని, వచ్చినంక ఈ ప్రాంతం విద్యార్థులు తోటి ఉద్యోగస్తులను విడిచి వెళ్లడం బాధగా ఉంటదన్నారు . నాకు తోటి ఉద్యోగాస్తులు సన్మానించడం ఎప్పటికీ మర్చిపోలేనటువంటి ఉల్లాసం జ్ఞాపకం లాగా మిగిలిపోతుంద న్నారు. ఉద్యోగంలో చేసిన సేవలు నా ముందున్న



తోటి ఉద్యోగస్తులు, విద్యార్థులు సన్మానంలో చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలేష్ రెడ్డి డిడిఎస్ డబ్లు, గౌస్ హస్మి టీహెచ్ డబ్ల్యూ ఓస్ రాష్ట్ర అధ్యక్షులు, చందా శ్రీనివాస్ ప్రస్తుత ఏ ఎస్ సి డి ఓ, వెంకట్ రెడ్డి టి ఎన్జీవోస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు, కృష్ణ టి హెచ్ డబ్ల్యు ఓస్ జిల్లా అధ్యక్షులు, శంకర్ ఏ ఎస్ సి డి ఓ సంగారెడ్డి

# విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందుకు కాంప్లేక్స్ సమావేశాలు

వెల్దుర్తి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి ప్రేమ్ కుమార్:వెల్దుర్తి విద్యార్తుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడానికి స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ఎంతో దోహద పడతాయని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రొఫెసర్ డి రాధా కృష్ణ అన్నారు. శనివారం మాసాయిపేట ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్న భౌతిక రసాయన శాస్త్ర స్కూల్ కాంప్లెక్స్ శిక్షణ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... నవంబర్ లోఈసీఈఆర్టీ వారి ఆధ్వర్యంలో నిర్వహించే నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని , జిల్లా విద్యార్థులు అందులో మంచి ప్రతిభ కనపరిచేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని అన్నారు.ఈ సమావేశం లో మండల నోడల్ అధికారి రాజేశ్వర్ రావు గారు,స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మపురి ,కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ లు రంగారెడ్డి , ఆంజనేయులు మరియు వివిధ మండలాల నుండి



విచ్చేసిన భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాగారం సీరినీటీ స్కూలు ఆధ్వర్యంలో వన మహోత్సవంలో పాల్గొన్నా ఎంపి ఈటెల రాజేందర్ చైర్మన్ చంద్రారెడ్డి.

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీలో మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేంద్ర వన మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్నారు.నాగారం 14వ వర్డ్, ప్రశాంత్ నాగర్ లో ఎంపి ఈటెల రాజేందర్ రాజేందర్ సీరినీటి విద్యార్థుల సమక్షంలో చెట్లను నాటి వృక్షాల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించరుం.మానవాళికి వృక్షాలు జీవనాధారం అని,పర్యావరణానికి మేలు చేసి, వర్షాలు కురవడనికి సహకరిస్తాయి అని, మానవాళికి ఆక్సిజన్ ను అందించి జనజీవనానికి ఎంతగానో దోహద పడతాయి అని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి ,బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమల్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు వేణు, జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరువెంగళ లక్ష్మి, స్థానిక కౌన్సిలర్లు మరియు బిజెపి సీనియర్ నాయకులు బైరెడ్డి మల్లారెడ్డి, బలరాం ,తడిసిన సూర్య శేఖర్ రెడ్డి ,ఎల్లారెడ్డి, మామిడి జంగారెడ్డి, రామక్కపేట రవీందర్ రెడ్డి , నక్క కిషోర్, జూపల్లి నరేష్, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, బుల్లపు



సురేందర్ రెడ్డి, కర్ర వెంకటేశ్వరరావు, వల్లాల శ్రీనివాస్ సతీష్ రెడ్డి ,అకాల సురేష్ కేశవరెడ్డి ,మాధవరావు, షాజీ రాకేష్, రాహుల్ రెడ్డి, నరేందర్ రెడ్డి ,వామన్ ,కృష్ణ చారి, రాజశేఖర్, భాస్కర్ వినయ్ రెడ్డి ,చారి, మధుసూదన్, ముద్రగణ శ్రీనివాస్, సురేందర్ గౌడ్, యాదగిరి ,లక్ష్మణ్ చారి, సెరినిటి స్కూలు విద్యార్థులు, బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో డెంగ్యూ టైఫాయిడ్ జాగ్రత్త.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :వాతావరణం లోని మార్పుల కారణంగా సంగారెడ్డి జిల్లా ప్రజలు డెంగ్యూ, టైఫాయిడ్ వంటి మరియు మలేరియా వంటి వ్యాధులు బారిన పడుతున్నారు. జర పీడితులతో దావకానాలు కిటకిటలాడుతున్నాయి. ఓపి కేసులతో పాటు ఇన్ పేసెంటు కేసులు అధికంగా నమోదు అవుతున్నాయి. జిల్లాలో అధికారికంగా 70 డెంగీ కేసులు నమోదు కాగా, అధికారుల దృష్టికి రాణి కేసుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు సమాచారం, సంగారెడ్డి జిల్లాలో 14 15 టైఫాయిడ్ కేసులు నమోదయ్యాయి. హాస్పిటల్ లో ఇన్ని పేషెంట్లు ఉన్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో పెద్ద సంఖ్యలో ఖాళీలు ఉన్నాయన్న సంగతి మర్చిపోతున్నారు. ఆస్పత్రుల్లో భారీ పడకల లోటు ఉందని తాజాగా కాక నివేదనగలవు కూడా తెలిపింది. ఈ యొక్క వ్యాధులు జిల్లాలోని ఎక్కువగా నమోదవుతున్నట్టు తెలిసింది మేడ్చల్ సంగారెడ్డి ఖమ్మం వరంగల్ నిజాంబాద్ జిల్లాలలో ఎక్కువ ఉందని తెలిపారు. దోమల వ్యాప్తి జరగకుండా అన్ని జిల్లాల్లో అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో కొన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు కల్పన లక్ష్యంగా ఏర్పాటైన ఆసుపత్రి అభివృద్ధి కమిటీల ఓసే లేదు జిల్లా ఆసుపత్రులకు జడ్పీ చైర్మన్ లను, పి, హెచ్, శ్రీలకు,



ఎంపీపీలు చైర్మన్లుగా వివరించే అభివృద్ధి కమిటీల్లో స్థానికంగా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. చాలా రోజుల నుండి ప్రభుత్వ ఆసుపత్రుల్లో అభివృద్ధి కమిటీలు లేక ఆస్పత్రుల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది ప్రతి మూడు నెలలకు ఒకసారి జరగవలసిన కమిటీల సమావేశాలు నిర్వహించడం లేదు. మరోవైపు ఆసుపత్రులకు ఆరోకూర నిధులు వస్తున్నాడంతో అభివృద్ధి పనులు చేయలేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రభుత్వం నుంచి సరిపడా నిధులు మంజూరు కావడం లేదు దీంతో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు.

# వ్యవసాయ భూముల్లో గంజాయి మొక్కలు తనిఖీలు



**మండల పోలీస్ అధికారి ఎస్ఐ రాజశేఖర్**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 03 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్

నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో శనివారం జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్ మరియు పోలీస్ సిబ్బంది తో కలిసి బోరంచ ,మాయికోడ్ తండా,రాణపూర్ తండా, పత్తి, సోయా, పలు రకాల పంట చేనులలో ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.అనంతరం ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ...వివిధ గ్రామాలకు చెందిన ప్రజలకూ ముఖ్య గమనిక ఎవరైనా గ్రామంలో గంజాయి సాగు చేసిన రవాణా చేస్తున్న పట్టుబడితే కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరిగింది మరియు కొత్త చట్టం ప్రకారం ఆస్తులను కూడా గవర్నమెంట్ అటాచ్ చేస్తుంది అని పేర్కొన్నారు.అనంతరం ఎవరైనా పట్టుబడితే వారికి ప్రభుత్వం నుండి వచ్చే ఎలాంటి పథకాలకు అర్హతలు కారు అని తెలిపారు.ఎవరన్నా సాగు చేసిన పోలీస్ వారికి తెలియజేయాలి వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచబడును అని సూచించారు.

# ఆదివాసి హక్కుల సంఘీబావ సదస్సును జయప్రదం చేయాలి



జవహర్ నగర్ సూర్య ప్రభంజనం :ఈనెల ఆగస్టు 9,10 హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్లింగంపల్లిలో ఆదివాసి హక్కులు-కార్పొరేటీకరణ సంఘీభావ ఉద్యమాలు అనే అంశాలపై జరిగే అఖిల భారత సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. శనివారం రోజు స్థానిక జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల బాలాజీనగర్ ధక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు, ఆదివాసి హక్కుల సంఘీబావ పోరాట వేదిక తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ల బాగస్వామ్య సభ్యులు రషీద్ ద్రావిడ అధ్యక్షతన పై కార్యక్రమం జరిగింది. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలని, భారత ప్రజలు తమ కోసం తాము రాసుకొని ప్రకటించుకున్న రాజ్యాంగమే ప్రాతినిధ్య ప్రభుత్వాలకు మార్గ దర్శకం కావాలని వెల్లడించారు. చట్టబద్ధ పాలన లేకుండా అసమానతలకు, వివక్షలకు గురవుతున్న ప్రజలకు రక్షణ ఉండదని, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగబద్ధ పాలన దిశగా మన సమాజం చాలా సుదీర్ఘ ప్రయాణం చేసినా, ప్రజల ఆకాంక్షలు ఇంకా పూర్తిస్థాయిలో అమలులోకి రాలేదని అన్నారు. అనేక పోరాటాల అనుభవం నుంచి జీవితం ఉన్నతంగా ఎదగాలని, రక్షణ ఉండాలని, మానవీయం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, దీని వెనుక వలస పాలనకు వ్యతిరేకంగా సాగిన ప్రజాస్వామిక ఆందోళన ఉన్నదని, ఇందులో భూస్వామ్యానికి వ్యతిరేకంగా పేద రైతులు, కూలీలు చేసిన ఉద్యమాలు ఉన్నాయన్నారు. కులవ్యవస్థకు వ్యతిరేకంగా దళిత బహు-జనులు చేసిన విముక్తి పోరాటాలు, శ్రమ దోపిడీ నుంచి బైట పడి కష్టానికి తగిన ప్రతిఫలం దక్కాలనే కార్మిక పోరాటాలు, అన్ని వర్గాల్లోని, కులాల్లోని, మతాల్లోని స్త్రీలు చేసిన పితృస్వామ్య వ్యతిరేక తిరుగుబాట్లు, అడవిలోకి చొరబడాలనుకున్న మైదాన ప్రాంత రాజ్యాలకు, రాజరికాలకు, బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా సాగిన ఆదివాసీ పోరాటాలు మత ప్రమేయం లేని బహిరంగ జీవితం కావాలనే లౌకిక విలువల కోసం అన్ని మతాల ప్రజలు చేసిన పోరాటాలు, ప్రజా జీవితం నుంచి వచ్చిన ఈ పోరాటాలతోపాటు అద్భుతమైన విలువలను నెలకొల్పాయని గుర్తు చేశారు. దేశం ప్రజాస్వామిక సమాజంగా మారాలంటే ఈ ఆదర్శాలన్నీ అమలు కావాలని రాజ్యాంగ రచయితలు గట్టిగా అనుకున్నారని పేర్కొన్నారు. దీని కోసం రాజ్యాంగం పౌరులందరికీ ప్రాథమిక హక్కులు ఇచ్చి, ప్రభుత్వం ఎట్లా నడుచుకోవాలో ఆదేశిక సూత్రాలను ప్రకటించి, పీడిత సమూహాలు మిగతా ప్రజలతో సమానంగా ఎదగడానికి, చట్టబద్ధ రక్షణ పొందడానికి ప్రత్యేక చట్టాలను తనతో భాగం చేసుకుందని, కానీ ఆదివాసులకు అలాంటి ప్రత్యేక చట్టాలను కల్పించలేదని మండిపడ్డారు. ముఖ్యంగా పెట్టుబడి ప్రపంచీకరణకు అనుగుణంగా ప్రభుత్వం నూతన ఆర్థిక విధానాలను తీసుకొచ్చిన పిమ్మట, అప్పటి నుంచి ప్రజల జీవనోపాధుల విధ్వంసం, నిరుద్యోగం, అధిక ధరల వంటి సమస్యలు తీవ్రమయ్యాయని, ప్రభుత్వం ప్రజలు వదిలేసి మార్కెట్ కోసం పని చేయడం మొదలు పెట్టిందని అన్నారు. ఈ అంతర్జాతీయ ఆర్థిక రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ముప్పై ఏళ్ల కిందటి ప్రైవేటీకరణ కార్పొరేటీకరణగా విశ్వరూపం ధరించి, ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్ల చేతిలోకి వెళ్లిపోయాయని, ఇంకో పక్క గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాల్లోని సహజ వనరుల మీద కార్పొరేట్ సంస్థల పట్టు బిగించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక విధానాలను పూర్తిగా మార్చేశాయని అన్నారు. దేశంలోని ఆదివాసీ ప్రాంతాల అడవుల్లోని సహజ వనరులను సొంతం చేసుకోడానికి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుమతి ఇవ్వడంతో, ఆదివాసుల అస్తిత్వం సంక్షోభంలో పడిపోయిందని, దీన్నుంచి బైటికి రావడానికి ఆదివాసులు పోరాడుతున్నారని, తమకు రాజ్యాంగం ఇచ్చిన హక్కుల కోసం జీవన్మరణ ఉద్యమాల్లో తలమునకలయ్యారని వెల్లడించారు. వాళ్లను అణచివేయడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి మారణకాండకు పాల్పడుతున్నదని, ఇందులో భాగంగా మధ్య భారతదేశంలో గత ఐదారు నెలలుగా వందలాది మంది ఆదివాసులను భారత సైనికులు, పోలీసులు కాల్చేశారని అన్నారు. అడవిలో ఆదివాసులు ఉన్నంత వరకు అక్కడి వనరులను స్వాధీనం చేసుకోవడం సాధ్యం కాదని ప్రభుత్వాలకు తెలిసిపోయి, వాళ్లను అక్కడి నుంచి నిర్వాసితులనైనా చేయాలి, లేదా నిర్మూలించాలనే ఉద్దేశ్యంతో ఆపరేషన్ కగార్ పేరిట అంతిమ యుద్ధాన్ని అటు మావోయిస్టులను, ఇటు ఆదివాసులను ఏకకాలంలో అణిచివేతకు గురి చేస్తున్నదని ఆరోపించారు. ఆదివాసులు చేస్తున్న పోరాటం కేవలం వాళ్ల జీవితానికి, సంస్కృతికి సంబంధించింది మాత్రమే కాదని, దేశ ప్రజలందరికీ చెందాల్సిన సహజ సంపద గుప్పెడు మంది కార్పొరేట్ల సొంతం కావడం రాజ్యాంగంలోని సమానత్వ సూత్రానికి వ్యతిరేకం అని అన్నారు. ఈ అవగాహనతో ఇవాళ దేశ ప్రజలందరూ ఆదివాసుల పక్షాన నిలబడాలని పిలుపునిచ్చారు. అడవుల్ని కాపాడి, పర్యావరణాన్ని పరిరక్షించుకొని, కేంద్రంలోని బీజేపీ అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలు రాజ్యాంగ విలువలకు వ్యతిరేకం అని, ప్రజల సంక్షేమాన్ని వదిలేసి కార్పొరేట్ల కోసం ఆదివాసులను చంపేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని, ఈ మాట దేశమంతా వినిపించేలా ఎలుగెత్తి చాటవలసి ఉన్నదని అన్నారు. ఇందులో భాగంగా ఏర్పడ్డ 'ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక' అఖిల భారత సదస్సు తలపెట్టిందని, దీన్ని విజయవంతం చేయాలని ఆదివాసీ ఉద్యమకారులను, పర్యావరణ ప్రేమికులను, ప్రజాస్వామికవాదులను,పీడిత ఆదివాసీలను కోరారు. ఈపై కార్యక్రమంలో పిడిఎం చంద్రమౌళి, ఇఫ్టూ షేక్ షావలి, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ప్రవీణ్, ఐ.ఎఫ్.టి.యు. శివబాబు, ఏ.ఐ.ఎఫ్.టి.యు. మల్లేష్, చైతన్య మహిళా సంఘం అల్లూరి సావిత్రి, ఐపిఓడబ్ల్యూ పి.సునిత, ఎం.పుణ్యవతి, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ టి.కాలేషా, సైయద్, టివిఐవి మబ్బుబాలు, భారత్ బచావో సోమయ్య తధితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# ఖేడ్ లో పలు కాలనీలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్, కమిషనర్

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 03 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయ-ణఖేడ్ పట్టణం పరిధిలో శనివారం ఉదయం గౌలి గల్లి,వడ్ల గల్లి, మార్వాడి గల్లి లలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్,కమిషనర్ పర్యటించారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ...పారిశుధ్య నిర్వహణ మరియు మంచి నీటి సరఫరా, ఇంటింటా చెత్త సేకరణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అలాగే కాలని వాసులకు వర్షాకాలం లో వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహ కల్పించడం జరిగింది. అలాగే దోమల నివారణకు బ్లీచింగ్ వేయడం స్ప్రే చేయించడం జరిగింది.



# తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు



గైగోళ్ళపల్లి గ్రామపంచాయతీ లోని ఉడతల గూడెం అంగన్వాడి సెంటర్లో శనివారం నిర్వహించిన మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు . అన్న ప్రసన్నలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ తోడేటి పద్మ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు ధావఖనల్లో ప్రసవించే తల్లులకు తల్లిపాల వారోత్సవాలు గురించి వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలి. ఆ ముర్రిపాలు అమ్రుతం తో సమానమైనవి. ఆరోగ్య తెలంగాణ భాగస్వాములలో ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ,ఆరోగ్యశాఖ, సమన్వయంతో తల్లిపాల సంస్కృతి వలన తల్లులకు పిల్లలకు కలిగే ప్రయోజనాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో గైగోల్లపల్లి పంచాయతీ కార్యదర్శి ఎస్. కే. మహమూదా బేగం. హెచ్ఎం.శారాద, అంగన్వాడీ టీచర్ టి పద్మ. ఏఎన్ఎం అరుణ. ఆశా వర్కర్లు, ఆయా కుమ్మరి కుంట్ల వెంకటలక్ష్మి, తల్లులు. తదితరులు పాల్గొన్నారు.

# కార్మికరాలు సురేఖకి రావలసిన గ్రాడ్యుయేట్ ఇప్పించిన.

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్.**

వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు :కుత్బుల్లాపూర్ జీడిమెట్ల ఇండస్ట్రీ ఏరియాలో "శ్రీ సత్య సాయి ఫాలీ ప్యాక్ షెడ్ నెంబర్ డీ-35, ఫేస్-4" కంపెనీలో సురేఖ అనే కార్మికురాలు గత కొన్ని సంవత్సరాల నుంచి పనిచేసేవారు, అనువార్య కారణాలవల్ల, కంపెనీ యజమాన్యం కార్మికరాలు సురేఖని తీసివేయడం జరిగింది. సురేఖ అనే కార్మికరాలకి గ్రాడ్యుయేట్ రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికురాలు తమకు తెలిసిన కార్మిక మిత్రుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు..వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో చర్చించి కార్మికురాలు సురేఖ



కి రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు ఇప్పించారు. కార్మికురాలు సురేఖ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యశ్రీలో గుండె చికిత్సలు చేర్చాలి



నంద్యాల, సూర్య ప్రభంజనం: ముస్లిం హక్కుల పోరాట సమితి కార్యాలయంలో పత్రిక ప్రకటన గుండె వ్యాధి లివర్వ్ కిడ్నీలు తదితరు సంబంధించిన వ్యాధులకు ఆరోగ్యశ్రీలో చేర్చి మందులు ఇవ్వాల్సిందిగా ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ఎస్ ఎండీ. యూనుస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి కోరుతున్నాము గుండె వ్యాధి ఉన్నవారు మాత్రల కోసం నెలకు 5 నుంచి 6 వేల రూపాయల వరకు మందులు అవుతున్నాయి ఒక్కసారి గుండె వ్యాధి నిర్ధారణ అయితే నెలకు 6000 రూపాయలు మందులు పెట్టాల్సి వస్తుంది అదేవిధంగా క్యాన్సరు కిడ్నీ లివర్ అన్ని ఆరోగ్యసిలో మందులు కూడా ఉచితంగా పెడితేపెచాలా మంచిదే రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మనుషులు చేసుకొని పేదవారికి గుండె వ్యాధి వస్తే వాళ్ల దగ్గర డబ్బులు ఉండవు ప్రభుత్వం గుండె జబ్బుకు ఆరోగ్యశ్రీలో చేర్చింది మంచిదే అందుకు మందులు కూడా ఉచితంగా ఇస్తే బాగుంటుందని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎండీ యూనుస్ మాట్లాడుతూ గుండె వ్యాధి లివరు కిడ్నీ క్యాన్సరు ఇవన్నీ జబ్బులు చాలా ఖరీదైనవి అందుకు మందులు కూడా ఆరోగ్యశ్రీలో చేరిస్తే పేదవారికి మేలు చేసిన వారు అవుతారు అందుకు మా విన్నపం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు దీని మీద కూడా ఆలోచన చేయవలసిందిగా ముస్లిం హక్కుల పోరాట సమితి నాయకులు కోర-ుతున్నాము

# రైతులకు ఎలాంటి నిబంధనలు లేకుండా రుణమాఫీ పూర్తి చేయాలి రెబ్బస్ రాములు సిపిఐ జిల్లా నాయకులు



రామన్నపేట సూర్య ప్రభంజనం :రేషన్ కార్డు ఉన్నవాళ్లకే రుణమాఫీ చేసా-మని మొదటిలో ప్రభుత్వం ప్రకటించింది దీనికి ఇతర ప్రతిపక్షాల పార్టీలు ఆందోళన చేయగా రేషన్ కార్డు లేకుండా కూడా రు-ణమాఫీ చేస్తామని ప్రభుత్వం చెప్పింది ఇప్పుడు మొదటి విడత రెండో విడత రుణమాఫీ చేశారు మూడో విడత కూడా ఈనెల 15 తారీకు లోపు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం అంటున్నాది కానీ ఫస్ట్ పెడతా రెండో పెడతా రుణమాఫీలో రేషన్ కార్డు నిబంధనల ప్రకారం లేనివారికి రుణమాఫీ కాలేదు ప్రభుత్వం దీనిని గమనించి రేషన్ కార్డు లేకుండా కూడా మూడో విడతవరకైనా రుణమాఫీ చేయాలని అధికారులను రైతులు వేడుకుంటున్నారు రెండు దశలలో రుణమాఫీ కాకపోవడం వల్ల ఇటు బ్యాంకుల చుట్టూ అటు వ్యవసాయ అధికారుల చుట్టూ రైతులు తిరగవలసి వస్తుంది లాస్ట్ కు వ్యవసాయ అధికారులు రేషన్ కార్డు లేదని అందుకనే రుణమాఫీ కాలేదని చెప్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం పేద రైతులకు కొంతమందికి రేషన్ కార్డు లేదు కొంతమందికి రేషన్ కార్డు అని చెప్పి ఆప్షన్లో చూపిస్తూ రుణమాఫీ కాలేదు ఇలాంటి తరుణంలో ప్రభుత్వం అన్ని కోణాలలో ఆలోచించి రుణమాఫీ చేయాలని సిపిఐ నాయకులు రెబ్బస్ రాములు మండల పార్టీ కార్యదర్శి ఊట్కూరు నరసింహా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ రైతు సంఘం కార్యదర్శి కూనూర్ లక్ష్మణ్ అధ్యక్షులు ఊట్కూరు కృష్ణ రామోజీ నర్సింహ చారి ఒక ప్రకటనలో కోరారు

ప్రభుత్వము ఇప్పుడు తెల్ల రేషన్ కార్డు లేని వారికి కొత్త కార్డులు ఇస్తామని చెప్తున్నారు వీరికి కూడా ఎలాంటి నిబంధనలు లేకుండా అర్హులైన వారికి మరియు ప్రభుత్వంలో అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగస్తుల గూడా రేషన్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం ఈ ఉద్యోగస్తులకు తెల్ల రేషన్ కార్డు లేకపోవడం వలన ప్రభుత్వం కల్పించే పథకాలలో వారి పిల్లలకు కూడా వివిధ చదువుల కోసం కూడా ఇబ్బంది పడుతున్నారు అందుకని ప్రభుత్వం ఎలాంటి నిబంధనలు లేకుండా గుర్తించి వారికి న్యాయం చేసే విధంగా చూడాలని పార్టీ నాయకులు కోరుతున్నారు

# అసెంబ్లీ అధ్యక్ష పదవికి దీటుగా పోటీ మాలి పటేల్ శివకాంత్

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 03 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్:నారాయణఖేడ్ అసెంబ్లీ యూత్ అధ్యక్ష పదవికి మాలి పటేల్ శివకాంత్ నామినేషన్ వేశారు యువతపై మంచి పట్టు అదే విధంగా అన్ని విషయాల పైన అనర్గళంగా మాట్లాడే వాగ్చాతుర్యం మరియు అందరినీ మనవాళ్లే అని కలుపుకుపోయే స్వభావం నారాయణఖేడ్ అసెంబ్లీలో యువకులు కూడా శివకాంత్ ఉంటే మంచి ధైర్యం ఏదైనా ఆపద ఉంది అని అంటే నేనున్నా అని ధైర్యం నింపుతాడు అని నియోజకవర్గ యువ నాయకులు తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ సురేష్ కుమార్ షెట్కర్ నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మాజీ జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షేట్కర్, డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి సంగీతాజిత్తు షెట్కార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కర్, కాంగ్రెస్ యువ నాయకులు సాగర్ షెట్కార్, యూత్ అసెంబ్లీ అధ్యక్షులు కె





శ్రీనివాస్ అందరూ జరగబోయే యూత్ అసెంబ్లీ ఎలక్షన్లో విజయం సాధించాలని ముందుగా శివకాంత్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# పెర్కిట్ తెలుగు మీడియం పాఠశాలకు సీసీ కెమెరాల వితరణ

ఆర్మూర్ ఆగస్ట్ 03 వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కి. శ్రావణ్ :ఆర్మూర్ మండలం పెర్కిట్ ఉన్నత పాఠశాల తెలుగు మీడియంలో శనివారం రోజున 1998-99 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సీసీ కెమెరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ కి అందజేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్య అతిథి పి. రఘునాథ్ మాట్లాడుతూ పాఠశాల పరిసరాల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కెమెరాలను అందజేసిన పూర్వ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల నిర్వహించుకున్న మా పదవ తరగతి మిత్రుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనంలో మేమందరం కలిసి పాఠశాలకు సీసీ కెమెరా ఇవ్వాలని నిర్ణయించుకున్నామని అన్నారు. విద్యార్థులు భద్రంగా ఉంచుకోవాలని, మంచి ఉన్నత చదువులు చదవాలని కోరారు. పా-ఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాసు వితరణ ఇచ్చిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పా-



ఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వేముల దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు



వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట : నార్మూల్ మాజీ మదర్ డైరీ చైర్మన్ గంగుల కృష్ణారెడ్డి హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారిని కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట సీనియర్ నాయకులు పున్న జగన్మోహన్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, కేతేపల్లి మాజీ జడ్పిటిసి మల్లికార్జునరావు, చిట్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య తదితరులు ఉన్నారు.

# మండల పరిధిలోని మత్తు పదార్థాలు (గంజాయి మరియు డ్రగ్స్) నిషేధం పై బోర్డు





సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 03 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో మనూర్ పట్టణం పరిధిలో శనివారం జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్ఐ రాజశేఖర్, పోలీసు సిబ్బంది తో కలిసి మండలం పరిధిలో పలు చౌరస్తా వద్ద మత్తు పదార్థాలు (గంజాయి మరియు డ్రగ్స్) అమ్మినా ,కొన్నా, సేవించిన మరియు పండించిన, చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచిక బోర్డులు పెట్టడం జరిగింది అనంతరం స్థానం ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ... మండల పరిధిలోని చర్యలకు పాల్పడిన వ్యక్తుల వివరాలను %హా-చూదీ% నెంబర్: 8712656777, స్థానిక ఎస్ఐ 8712656758, ఖేడ్ సిఐ 8712656733, ఖేడ్ 8712656709కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794